ఎల్వోసీ అందజేత

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ వెంకటమ్మ తోటకు చెందిన జె.కిశోర్‌కుమార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.1లక్ష 50 వేలకు సంబంధించిన ఎల్వోసీని సోమవారం ఎంఐఎం పార్టీ ఎమ్మెల్సీ మిర్జా రహమత్ బేగ్ ఖాద్రి, ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్‌తో కలిసి అందజేశారు. – మెహిదీపట్నం

జొన్నలగడ్డ జగన్ మోహనరావుకు

గౌరవ డాక్టరేట్

తెలుగు యూనివర్సిటీ, సెప్టెంబర్ 2: తెలుగు పౌరాణిక పద్య నాటక రంగానికి ఐదు దశాబ్దాలుగా ఎనలేని సేవలు అందిస్తున్న జొన్నలగడ్డ జగన్మోహనరావుకు చెన్నై గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. తెలుగు భాషను కాపాడుతూ పౌరాణిక నాటకరంగంలో 52 ఏండ్లుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో 2400కు పైగా నాటక ప్రదర్శనలతో రాణిస్తున్నందుకుగాను జగన్మోహనరావుకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు.

2వేలు ఇవ్వలేదని వ్యక్తి పై దాడి

చిక్కడపల్లి : రెండు వేలు ఇవ్వలేదని ఓ వ్యక్తి పై దాడి చేశారు. బాగ్‌లింగంపల్లిలో ఓ పాన్ షాప్ దగ్గరికి చోటు, నవీన్‌లు ఇద్దరు యువకులు వచ్చి అక్కడ పనిచేసే మాస్టర్‌తో రూ.2వేలు ఇవ్వలని గోడవకు దిగి మాస్టర్‌ను కొట్టారు. దీంతో బాధితుడు చిక్కడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నగరంలో చిత్తడి..నాలాల పరిశీలన

హకీంపేట్ బుల్కాపూర్‌లో చెక్‌డ్యాం ఎత్తును తగ్గించాలి ● ఆదేశించిన కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

● పరిసరాలను పరిశీలించిన కార్పొరేటర్లు అమృత, ఉమా, విజయ్‌కుమార్‌గౌడ్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 2: ప్రజలకు వర్షం నీటితో ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్ అధికారులను ఆదేశించారు. సోమవారం టోలిచౌకి,నానల్‌నగర్ డివిజన్‌లలో వర్షం ప్రభావిత ప్రాంతాలలో జీహెచ్‌ఎంసీ సర్కిల్ 12,13 ఈఈలు లాల్‌సింగ్,వెంకటశేషయ్యలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా హకీంపేట్ బుల్కాపూర్ నాలా పై భాగంలో ఉన్న చెక్ డ్యాంను పరిశీలించి దానిని ఎత్తును తగ్గించాలని మిలటరీ అధికారులను ఎమ్మెల్యే కోరారు.

దీనికి స్పందించిన మిలటరీ అధికారులు తగిన ప్రతిపాదనలు లిఖిత పూర్వకంగా ఇస్తే పరిశీలిస్తామని చెప్పారు. దీంతో ఎమ్మెల్యే జీహెచ్‌ఎంసీ అధికారులకు ఈ మేరకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎండీ.నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాం ప్రాంతంలో వర్షం నీరు పోయేలా పనిచేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

రత్నానగర్‌లో నల్లకుంట కార్పొరేటర్ పరిశీలన

అంబర్‌పేట: వరుసగా మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు హుస్సేన్‌సాగర్ నాలాలో వరద ప్రవాహం పెరిగింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతమైన నల్లకుంట డివిజన్ రత్నానగర్‌లో కార్పొరేటర్ వై.అమృత పర్యటించి అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మ్యాన్‌హోల్‌లను పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు కిశోర్‌కుమార్, పాతకోట మహేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాసబ్‌ట్యాంక్‌లో కూలిన చెట్టు

మెహిదీపట్నం: నాంపల్లి నియోజకవర్గం రెడ్‌హిల్స్ డివిజన్ మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో పెద్ద చెట్టు కూలడంతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ తక్షణ చర్యలు చేపట్టారు. సమాచారం అందుకున్న ఆయన హుటాహుటిన అక్కడకు చేరుకుని జీహెచ్‌ఎంసీ ఎమర్జన్సీ బృందాలను రప్పించి రోడ్డుపై ఉన్న చెట్టును తొలగింపజేశారు.

అంబర్‌పేట నాలా పరిశీలన

గోల్నాక: భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కార్పొరేటర్ విజయ్ కుమార్‌గౌడ్ అంబర్ పేట డివిజన్ ఎస్టీపీ నాలాను అధికారులతో కలిసి పరిశీలించారు.

నాలాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వరద నీరు సజావుగా వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులకు సూచించారు.

కూలిన మైనార్టీ శ్మశానవాటిన ప్రహరీ గోడ

కాచిగూడ : నాలుగు రోజులుగా కుండపోతగా కరుస్తున్న వర్షంతో కాచిగూడ డివిజన్ బర్కత్‌పురలోని కాశీరాంజీర సమీపంలో గల మైనార్టీ శ్మశానవాటిన ప్రహరీ కూలిపోయింది. విషయం తెలుసుకున్న కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ ఘటనా స్థలాన్ని సందర్శించి కూలిపోయిన ప్రహరీ గొడను నిర్మించారు. ఈ కార్యక్రమంలో కన్నె రమేశ్ యాదవ్,జహీంగీర్, అమర్, మల్లికార్జున్, కృష్ణ, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

హకీంపేట్ బుల్కాపూర్ నాలా ప్రాంతంలో ఉన్న చెక్ డ్యాంను మిలటరీ అధికారులతో కలిసి పరిశీలిస్తున్న కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్

అధికారులతో కలిసి ఎస్టీపీ నాలాను పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్

రత్నానగర్‌లో హుస్సేన్‌సాగర్ సర్‌ప్లస్ నాలా ప్రాంతాన్ని సందర్శించిన నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత

మాసబ్‌ట్యాంక్ ప్రాంతంలో కూలిన చెట్టును తొలగింపజేస్తున్న ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

పూజారులకు గౌరవ వేతనాలు అందజేత

గోల్నాక క్యాంపు కార్యాలయంలో పూజారులకు గౌరవ వేతనాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, సెప్టెంబర్ 2 : నియోజకవర్గంలోని పలు గుడులలో ప్రతి రోజూ ధూప దీప, నైవేథ్యం సమర్పిస్తున్న పేద పూజారులకు ప్రతి నెలా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తన సొంత నిధులతో గౌరవ వేతనం అందజేస్తున్న విషయం తెలిసిందే. సోమవారం గోల్నాక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ నెలకు సంబంధించి 15 మంది పూజారులకు రూ. 5 వేల చొప్పున మొత్తం రూ.75 వేల నగదును ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అందజేశారు.ఈ సందర్భంగా పూజారులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొనారు.

చీరెలు, పండ్లు పంపిణీ: కొనిదెల యువసేవ ఆధ్వర్యంలో సినీ నటుడు పవణ్‌కళ్యాణ్ జన్మదినం సందర్భంగా సోమవారం పేదలకు చీరెల పంపిణీ, అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని చీరెలు పంపణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జయసింహ, రావులపాటి మోజస్, కొనిదెల యువసేవ ప్రతినిధులు నాగరాజ్, నాగేష్, మేఘా విజయ్, నరేష్, ఇబ్రహిం. శరత్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.
– ముషీరాబాద్, సెప్టెంబర్ 2

కార్వాన్‌లో ఘనంగా ముగిసిన భజన పోటీలు

వినాయక చవితిని పురస్కరించుకొని భజన భారతి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సంయుక్తాధ్వర్యంలో కార్వాన్‌లోని శివ శంకర క్రాంతి సేవా సమితి భవనంలో భజన పోటీలు నిర్వహించారు. భజన పోటీల్లో పాల్గొన్న చిన్నారుల విభాగంలో మొదటి స్థానం సాధించిన కనబరిచిన వారికి నిర్వాహకులు పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో భజన భారతి– భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు కేశవ రావు, గంగాధర్ జీ, చాట్ల వజ్రలింగం,జొన్నకుంటి మధుసుదన్, సందుగారు శ్రీనివాస్, కేశవ రావు, నామా యాదగిరి నేత, రమేష్, అక్కెర శంకర్, పుప్పాల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.– కార్వాన్, సెప్టెంబర్ 2

చరిత్రలో నిలిచింది 'సిద్ధాంత గ్రంథం'

సాహిత్య పరిశోధకుడు డాక్టర్ ముత్యం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కోదండరాం,తదితరులు

కాచిగూడ,సెప్టెంబర్ 2: తెలుగు సాహిత్య పరిశోధకుడు డాక్టర్ కె.ముత్యం శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటంపై రాసిన సిద్ధాంత గ్రంథం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పలువురు వ్యక్తలు కొనియాడారు.భారత్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో కళాశాల ఆడిటోరియంలో తెలుగు సహిత్య పరిశోధకుడు డాక్టర్ ముత్యం సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కె.ముత్యం చిత్రపటానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం,మాజీ ఎమ్మెల్యే పటోళ్ల శశిధర్ రెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత కె.శివారెడ్డి, తెలుగు సహిత్య అకాడమీ మాజీ అధ్యక్షుడు నందిని సిధారెడ్డి, జూలూరు గౌరీశంకర్, ప్రముఖ సాయితివేత్త నాలేశ్వరం శంకర్, ప్రొఫెసర్ వినాయక్‌రెడ్డి, ఓయూ ఆర్ట్స్ కళాశాల మాజీ అధ్యక్షుడు తులా రాజేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగునపడిన చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చి అనేక పుస్తకాలు ప్రచురించాడని వారు పేర్కొన్నారు.

మున్నూరు కాపులకు మంత్రి పదవి ఇవ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డా.కె.లక్ష్మణ్

రవీంద్రభారతి,సెప్టెంబర్ 2: మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమం ఆధ్వర్యంలో ఎడ్ల పొలాల మాస , బొడ్డెమ్మ పండుగ సంబురాలు రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. డా.బాల శ్రీనివాస్‌పటేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డా.కె.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బోనాలు, బతుకమ్మ పండుగలను రాష్ట్ర ప్రభుత్వ పండుగలుగా గుర్తించిందని, అదేవిధంగా మున్నూరు కాపుల ఎడ్ల పొలాల అమావాస్యను కూడా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, మాజీ ఎంపీ వీహెచ్ హనుమంతరావు, ఎండల లక్ష్మీనారాయణ, పూల రవీందర్, పుట్ట మధుకర్, విఠల్, సంతోష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటరావు, శ్రవణ్, వెంకట కిషన్‌పటేల్, మున్నూరు ఉద్యోగ సంఘం, విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

తల్లి, బిడ్డలు క్షేమం

అబిడ్స్, సెప్టెంబర్ 2 : పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణిని దవాఖానకు తరలించే క్రమంలో 108 అంబులెన్స్‌లో ప్రసవం చోటు చేసుకుంది. వివరాలోకి వెళితే.... బండ్లగూడ గంధంగూడ కాలనీకి చెందిన కృష్ణవేణి(22) రెండో కాన్పు కాగా ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అంబులెన్స్‌లో ఆమెను గోల్కొండ దవాఖానకు తరలిస్తుండగా లంగర్‌హౌజ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్దకు వచ్చే లోపు ఆమెకు పురిటి నొప్పులు అధికం కావడంతో 108 అంబులెన్స్ సిబ్బంది ఆమెకు డెలివరీ చేశారు. అనంతరం గోల్కొండ ఏరియా దవాఖానాకు తరలించారు. 108 సిబ్బందికి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

108 అంబులెన్స్‌లో డెలివరీ అయిన కృష్ణవేణి, తల్లీబిడ్డలు సురక్షితం

నివాళి: నల్లకుంట డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎం.నరసింహ అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందారు. తమిళనాడుకు చెందిన నరసింహ హైదరాబాద్‌కు వచ్చి నల్లకుంట సంజీవయ్యనగర్‌లో సెటిల్ అయ్యారు. సమాచారం తెలుసుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, సీహెచ్ భగవాన్, రవి, నాగరాజుగౌడ బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్‌యాదవ్, మూర్తి, శంకర్ తదితరులు కలిసి నరసింహ భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. – అంబర్‌పేట

మంత్రి శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

ఐఎంఏ రాష్ట్ర శాఖ డిమాండ్

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 2: నకిలీ వైద్యులు ఆర్ఎంపీ,పీఎంపీలపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చేస్తున్న ప్రక్షాళనకు సహకరించవద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు చేసిన వ్యాఖ్యల పట్ల ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ తీవ్రంగా ఖండిస్తుందని శాఖ అధ్యక్షుడు డాక్టర్ పి కాళీప్రసాద్ రావు,ప్రధాన కార్యదర్శి డాక్టర్ జే విజయరావు,కోశాధికారి డాక్టర్ రాజేంద్రకుమార్ యాదవ్‌లు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.మంత్రి శ్రీ ధర్ బాబు చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టీఎంసీ నకిలీ వైద్యుల పట్ల చేస్తున్న ప్రక్షాళన నేషనల్ మెడికల్ కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా యాక్ట్ 34,54లను అనుసరించి చేయడం జరుగుతుందన్నారు.

ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం

అరుంధతీనగర్‌బస్తీలో సమస్యలు తెలుసుకుంటున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

మైనార్టీ శ్మశానవాటిన స్థలాన్ని సందర్శించిన కాచిగూడ కార్పొరేటర్ ఉమా రమేశ్‌యాదవ్ తదితరులు

చిక్కడపల్లి,సెప్టెంబర్ 2: మూడు రోజులుకు భారీ వర్షాలకు పలు లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైయసింహ అన్నారు. అదేవిధంగా లోతట్టు ప్రాంత ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని హుస్సేన్‌సాగర్ పరీవాహక బస్తీ లైన అరుంధతి నగర్, సబర్మతి నగర్, అశోక్ నగర సౌభాగ్య అపార్ట్‌మెంట్ తదితర ప్రాంతాల్లో వరదనీరు నిలవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న ముఠా జయసింహ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా వర్షాలు కురవడంతో ఎమ్మెల్యే ముఠాగోపాల్ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, రాజ్‌కుమార్, జీవై గిరి, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, లక్ష్మణ్, చందు, పాండు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు : గన్‌ఫౌండ్రీలోని జిల్లా విద్యా శాఖ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన బోనాల వేడుకలలో టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ,టీజీవో అధ్యక్షుడు ఏలూరు శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ,టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు,స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు. అనంతరం బంగారు మైసమ్మ ఆలయానికి బోనాలను అమ్మవారికి నైవేథ్యంగా తీసుకెళ్లారు. పోతరాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి – సుల్తాన్‌బజార్

రేపు 'ఉషోదయ యుగం' గ్రంథ ఆవిష్కరణ

చిక్కడపల్లి,సెప్టెంబర్ 2: ప్రముఖ కవి, పరిశోధకుడు, విమర్శకుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర రంచించిన పి.హెచ్.డీ సిద్ధాంత గ్రంథం 'ఉషోదయ యుగం' ఆవిష్కరణ కార్యక్రమాన్ని యువ భారతి, నవ్య సాహితీ సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4న సాయంత్రం 5:30 గంటలకు శ్రీకృష్ణదేవరాయ తెలుగుభాషా నిలయంలో నిర్వహిసున్నట్లు నిర్వాహకుడు వేమరాజు విజయకుమార్ తెలిపారు. రచయిత ఫణీంద్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారుడు డాక్టర్ కె.వి.రమణాచారికి అంకితం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి తెలుగు విశ్వ విద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి.గౌరీ శంకర్, యువభారతి వ్యవస్థాపకుడు ఆచార్య వంపల్లి విశ్వనాథం, ప్రసిద్ధ విమర్శకుడు ఆచార్య ఎస్వీ, రామారావు తదితరలు హాజరవుతారన్నారు.

గౌండ్లమఠంలో అన్నదానం: శ్రావణ మాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకుని గౌండ్ల మఠంలో అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్తల పాలక మండలి అధ్యక్షుడు గొడిశాల నరేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్త నవీన్‌కుమార్ గౌడ్, సలహాదారులు నిర్మల నీలకంఠం గౌడ్‌లు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు బుర్రా భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు గడ్డమీద యగ్నేశ్వర్ గౌడ్, కోశాధికారి నిర్మల మనుజేందర్ గౌడ్, ఎ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. –అబిడ్స్

లంగర్‌హౌస్‌లో వ్యక్తి మృతి

మెహిదీపట్నం, సెప్టెంబర్ 2 : గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన లంగర్‌హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..లంగర్‌హౌస్‌లో గుర్తు తెలియని వ్యక్తి అపస్మారకంగా పడి ఉండగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అతడిని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

మైసూర్ రైల్లో దొంగతనం

కాచిగూడ,సెప్టెంబర్ 2: మైసూర్ రైల్లో ప్రయాణిస్తున్న ఓ ప్రయాణికుడి వెండి ఆభరణాలు, సెల్‌ఫోన్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం గచ్చిబౌలికి చెందిన కమల్ కుమార్‌బైర్వా(36)ఇన్‌కం టాక్స్ ఆఫీసర్. కాచిగూడ–మైసూర్ రైల్లో కాచిగూడకు వస్తుండగా మార్గమధ్య కామారెడ్డిలో బ్యాగు చూసుకునేసరికి అందులో ఉన్న 7 గ్రాముల వెండి ఆభరణాలు, 2 సెల్‌ఫోన్లను దొంగిలించారు. సోమవారం బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం నిజామాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేసినట్లు సీఐ తెలిపారు.

హెబ్రోన్ చర్చిలో ప్రార్థనలు ప్రారంభం

చిక్కడపల్లి,సెప్టెంబర్ 2: ప్రఖ్యాతి గాంచిన హెబ్రోను చర్చిలో ఇకనుంచి ప్రార్థనలు, కార్యకలాపాలు జరుగుతాయని తెలంగాణ స్టేట్ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ అన్నారు. కొంత కాలంగా సొసైటీ, ట్రస్ట్ సభ్యుల మధ్య చర్చి నిర్వాహణ కోసం గోడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. సోమవారం చర్చిలో హెబ్రోను సొసైటీ, ట్రస్ట్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా దీపక్ జాన్ హాజరై మాట్లాడుతూ హెబ్రోను చర్చిలో వివాదాలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు తీసు కున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వర రావు, సొసైటీ సభ్యులు జోసెఫ్ కురియన్ ట్రస్ట్ సభ్యు లు ఎస్.సీ.ఎఫ్ పీటర్, జాన్ సుబ్బారెడ్డి, బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రావణ మాసం చివరి సోమవారం పురస్కరించుకొని కార్వాన్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ప్రతినిధులు



కార్వాన్ ఉప్పర్ బస్తీలోని బాలాంజనేయ ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో పూజలు నిర్వహించారు.

కార్వాన్